RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

15 నవంబరు 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 67

## 'అభివృద్ధి' ప్రభంజనం

**ఎన్‌డీఏకు అఖండ విజయం!**

**ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నిన ఫలితాలు...**

**విపక్ష కూటమి నిర్ద్వంద్వంగా తిరస్కరణ**

**కాంగ్రెస్ పార్టీకి తీవ్ర పరాభవం**



**బీహార్ నవంబర్ 14:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి అఖండ మెజార్టీతో గెలుపొందింది. మొత్తం 243 స్థానాలకుగాను 203 చోట్ల జయభేరి మోగించింది. ఆర్‌జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ కూటమిని రాష్ట్ర ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. బిహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి నినాదానికే జై కొట్టి, ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలదన్నేలా ఎన్‌డీఏ కూటమికి అద్భుత విజయాన్ని కట్టబెట్టారు.

**ఎన్‌డీఏ కూటమికి 203 స్థానాల సునామీ**


243 అసెంబ్లీ స్థానాల్లో సాధారణ మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఎన్‌డీఏ ఏకంగా 203 స్థానాల్లో విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ కూటమిలో బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ-రామ్‌విలాస్ పాసవాన్, హిందూస్తానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌మోర్చా పార్టీలు ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 90, జనతాదళ్ - యునైటెడ్ (జేడీయూ) 85, లోక్ జనశక్తి పార్టీ-రామ్ విలాస్ (ఎల్‌జేపీ-ఆర్‌వీ) 19, హిందూస్థానీ ఆవామ్ మోర్చా (హెచ్‌ఏఎం (ఎస్)) 5, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) 4 ఉపముఖ్యమంత్రులు, ప్రముఖుల విజయఢంకా బీజేపీ సీనియర్ నేతలు,

మిగతా 2లో

### 'జంగిల్‌రాజ్'ను తిరస్కరించిన యువత

**"బిహార్ విజయం ప్రజాస్వామ్య జయమే బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం**

*బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి సాధించిన ప్రచండ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సంబరాల్లో నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని, ఈ విజయం భారత ప్రజాస్వామ్యానికే నిదర్శనమని కొనియాడారు.*



2



## జైత్రయాత్ర

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు రికార్డు విజయం**

**నవీన్ యాదవ్‌కు 24,729 ఓట్ల భారీ మెజారిటీ**

**బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలు**

**కౌంటింగ్ ఏకపక్షం...బీఆర్ఎస్‌కు దక్కని ఆధిక్యం**

**గాంధీభవన్‌లో హోరెత్తిన సంబరాలు**

**హైదరాబాద్ నవంబర్ 14:** ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. నవీన్ యాదవ్ ఏకంగా 24,729 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయం జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అత్యధిక మెజారిటీ కావడం విశేషం. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ వరుసగా గెలిచిన రెండో ఉపఎన్నిక ఇది (2024 జూన్‌లో కంటోన్మెంట్ ఉపఎన్నికలోనూ విజయం). ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మొదటి రౌండ్ నుంచే స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చారు. కౌంటింగ్ అంతా ఏకపక్షంగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఏ రౌండ్‌లోనూ ఆధిక్యం దక్కలేదు. నవీన్ యాదవ్ (కాంగ్రెస్) 98,988 24,729 ఓట్ల మెజారిటీ మాగంటి సునీత (బీఆర్ఎస్) 74,259 లంకల దీపక్ రెడ్డి (బీజేపీ) 17,061 డిపాజిట్ గల్లంతు ఈ ఉపపోరులో మొత్తం

మిగతా 2లో

### జూబ్లీహిల్స్ తీర్పు 'భూకంపానికి ముందు ప్రకంపన'

**"51% ఓట్లు రావడం బాధ్యతను పెంచింది హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా మారుస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి**

*జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరుగుతోందని, ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పును బీజేపీకి గట్టి హెచ్చరికగా అభివర్ణించారు.*



2

### రిగ్గింగ్‌తో గెలిచారు

**ఒక మహిళపై రౌడీయిజం**

**కాంగ్రెస్ విజయంపై మాగంటి సునీత ఫైర్**

**అండగా నిలిచిన వారిక కృతజ్ఞతలు**



2

## సస్పెన్స్ కింగ్ నితీశే!


**అతిపెద్ద పార్టీగా బీజేపీ గెలిచినా...**

**నితీశ్ (జేడీయూ) 'కింగ్‌మేకర్' పాత్ర ఎలా పోషిస్తున్నారు?**

**బీహార్ నవంబర్ 14:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని తిరిగి ఎన్‌డీఏ కూటమే దక్కించుకుంది. కానీ ముఖ్యమంత్రి (సీఎం) పదవిపై ఇప్పుడు రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అత్యధికంగా 90 స్థానాల్లో గెలుపొందిన బీజేపీ, మళ్లీ నితీశ్ కుమార్ (జేడీయూ - 85 స్థానాలు)కే సీఎం పదవిని అప్పగిస్తుందా? లేక సొంతంగా సీఎం పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తుందా? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఉద్రిక్తత పెంచిన 'జేడీయూ' ట్వీట్ తొలగింపు**

శుక్రవారం ఉదయం ఓట్ల లెక్కింపు జరుగుతున్న సమయంలో జేడీయూ పార్టీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా చేసిన సంచలన ట్వీట్ ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.



"న భూతో న భవిష్యతి, నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, ఉంటారు, కొనసాగుతారు" – జేడీయూ (తొలగించిన ట్వీట్)ఈ ట్వీట్‌ను కొన్ని నిమిషాల్లోనే డిలీట్ చేయడం, దానిపై పార్టీ వివరణ ఇవ్వకపోవడం రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు

మిగతా 2లో

### కాంగ్రెస్ గెలిచింది!"

**"డబ్బు, ఎంఐఎం సాయంతోనే**


**'మాకు కార్పొరేటర్లు కూడా లేరు, కానీ మా శక్తినంతా కూడగట్టుకున్నాం'**

**పరాజయ పాఠాలను నేర్చుకుని, లక్ష్యం జీహెచ్ఎంసీ ఎన్నికలే!**

**ఫలితాలపై లోతైన సమీక్షకు ఆదేశం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

2



## తెలంగాణను చుట్టుముట్టిన 'శీతల హేమం'!

**కోహిర్‌లో రికార్డు చలి, 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**సంగారెడ్డి కోహిర్‌లో దారుణం అత్యల్పంగా 7.8 డిగ్రీలు నమోదు,**

**వాహనదారులకు తీవ్ర అంతరాయం**

**ఈశాన్య దిశ నుంచి గంటకు 4 కి.మీ వేగంతో ఉపరితల పవనాలు.**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో చలి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు ఊహించని విధంగా పడిపోవడంతో రాష్ట్రం మొత్తం 'శీతల హేమ' వాతావరణాన్ని అనుభవిస్తోంది. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో సింగిల్ డిజిట్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీని తీవ్రత దృష్ట్యా, వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ అమలులో ఉంది. చలి తీవ్రతకు కేంద్ర బిందువుగా సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ నిలిచింది, ఇక్కడ అత్యల్పంగా 7.8 డిగ్రీలు

మిగతా 2లో

### రబ్బర్ బంతిలా తిరిగొస్తాం

**ఓటమిపై నిరాశ లేదు**

**ప్రజా తీర్పును శిరసావహిస్తాం**

**ఆత్మ విమర్శ తప్పదు**

**కాంగ్రెస్ అక్రమాలపై అంకుశం**

**జీతం లేకుండా పనిచేసిన సోషల్ మీడియా టీమ్‌కు సెల్యూట్**

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2



## జైత్రయాత్ర

58 మంది అభ్యర్థులు పోటీ పడగా, పోలైన ఓట్లలో నోటా నాలుగో స్థానంలో నిలిచింది. బీజేపీ అభ్యర్థి డిపాజిట్‌ను కోల్పోయారు.

**"పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యమే దీనికి కారణం": నవీన్ యాదవ్:**
తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకు, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కేవలం తనపై దుష్ప్రచారం చేయడానికి మాత్రమే పరిమితమైందని ఆయన ఆరోపించారు."పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదు. కేవలం నా గురించి దుష్ప్రచారం చేసి గెలవాలని చూసింది. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయి. ఎన్నికల్లో రిగ్గింగ్ రోజులు ఎప్పుడో పోయాయి. ప్రజలు వారి ఓటుతో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు." నవీన్ యాదవ్ గెలుపు అనంతరం నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధించడంతో, గాంధీభవన్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు అంబరాన్ని తాకాయి. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. సోనియా, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు.

## కాంగ్రెస్ గెలిచింది!"

## "డబ్బు, ఎంఐఎం సాయంతోనే

హైదరాబాద్:జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నిక ఫలితాలు అధికార కాంగ్రెస్‌కు విజయాన్ని అందించినా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఫలితాలపై కేంద్రమంత్రి, బీజేపీ ముఖ్య నేత కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు.కాంగ్రెస్ విజయం వెనుక ఉన్న రహస్యం కేవలం ఆ పార్టీ బలం కాదని కిషన్ రెడ్డి ఆరోపించారు. "కాంగ్రెస్ గెలుపు కేవలం ఎంఐఎం మద్దతు, భారీగా డబ్బు పంపిణీ చేయడం వల్లే సాధ్యమైంది," అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పరోక్షంగా, బైపోల్‌లో కాంగ్రెస్ అక్రమాలకు పాల్పడిందని ఆయన ధ్వజమెత్తారు.జూబ్లీహిల్స్‌లో తమ పార్టీ ఎదుర్కొన్న వాస్తవ పరిస్థితులను కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. "వాస్తవానికి జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎటువంటి బలం లేదు. మాకు అక్కడ కనీసం ఒక్క కార్పొరేటర్ కూడా లేరు," అని పేర్కొన్నారు. బలహీనమైన స్థానంలో ఉన్నప్పటికీ, తాము తమ శక్తినంతా కూడగట్టుకుని పోరాడామని, తమ ప్రయత్నం చేశామని వివరించారు.ప్రజల తీర్పును శిరసావహిస్తామని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి, ఈ ఓటమిపై పార్టీ సమగ్రంగా విశ్లేషణ జరుపుతుందని తెలిపారు. ఉప ఎన్నిక ఫలితాల పాఠాలను నేర్చుకున్న తర్వాత, పార్టీ తన పూర్తి దృష్టిని రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై కేంద్రీకరించనుందని ఆయన ప్రకటించారు.కిషన్ రెడ్డి చేసిన ఈ ఆరోపణలు, ముఖ్యంగా ఎంఐఎం మద్దతు మరియు డబ్బు పంపిణీపై చేసిన వ్యాఖ్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.

## రబ్బర్ బంతిలా తిరిగొస్తాం

హైదరాబాద్:జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో ఎదురైన పరాజయాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు (కేటీఆర్) ఆత్మవిశ్వాసంతో స్వీకరించారు. ఓటమిని తాత్కాలిక ఎదురుదెబ్బగా పేర్కొన్న ఆయన, ప్రజా పోరాటంలో పార్టీ పాత్రను, భవిష్యత్తు కార్యాచరణను తెలంగాణ భవన్ వేదికగా వివరించారు. "జూబ్లీహిల్స్‌లో ఓడిపోయామని మాకు ఎలాంటి నిరాశ లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు శిరోధార్యం," అని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే, ఓటమిపై సమగ్రంగా విశ్లేషించుకుని, ఆత్మవిమర్శ చేసుకుంటామని తెలిపారు. గత రెండేళ్లుగా తాము సమర్థవంతమైన ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, ఆరు గ్యారంటీలు, ఇతర ప్రజా సమస్యలపై నిలకడగా పోరాడామని గుర్తు చేశారు.ఈ ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి సంబంధించిన 'మూడు ఓట్ల' అక్రమ వ్యవహారాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచామని తెలిపారు. పారదర్శక ఎన్నికల నిర్వహణ కోసం తాము ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ (ఈసీ) దృష్టికి, అలాగే కోర్టుకు తీసుకెళ్తామని ప్రకటించారు."గెలుపోటములు సహజం. రబ్బర్ బంతిని గోడకు విసిరితే ఎంత బలంగా తిరిగొస్తుందో, మనం కూడా అంతే బలంగా తిరిగొద్దాం," అని కార్యకర్తలకు కేటీఆర్ ఉద్వేగభరితమైన పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో నిరాశ చెందవద్దని సూచించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కోసం చేసిన నిస్వార్థ సేవను కేటీఆర్ కొనియాడారు. దీపావళికి కూడా కుటుంబాలను వదిలి జూబ్లీహిల్స్‌లో పనిచేసిన వారికి, అలాగే తమ తండ్రి, అన్నయ్య పూజా కార్యక్రమాలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కష్టపడిన హరీశ్ రావు, ఎమ్మెల్సీ రవీందర్ రావుల నిబద్ధతకు ఆయన శిరస్సు వంచి నమస్కరించారు."తెలంగాణ ప్రజల కోసం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేదాకా శక్తివంచన లేకుండా కష్టపడాలి," అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## తెలంగాణను చుట్టుముట్టిన 'శీతల హేమం'!

ఉష్ణోగ్రత నమోదైంది. ఈ స్థాయి చలి 2016 నాటి రికార్డుకు దగ్గరగా ఉంది.ఇతర జిల్లాల్లో కూడా చలి ఇదే విధంగా ఉందికుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్: 8.3 డిగ్రీలువికారాబాద్ జిల్లా మోమిన్‌పేట: 8.7 డిగ్రీలురంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: 8.8 డిగ్రీలుసాయంత్రం 5 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు రహదారులను దట్టమైన పొగమంచు కమ్ముకుంటోంది. దీనివల్ల దృశ్యమానత తీవ్రంగా తగ్గి, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో ప్రయాణించేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈశాన్య దిశ నుంచి గంటకు 4 కి.మీ వేగంతో వీచే ఉపరితల గాలులు ఈ చలిని మరింత తీవ్రతరం చేయనున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు 14 డిగ్రీల వరకు ఉండవచ్చని అంచనా.

# బిహార్‌లో 'అభివృద్ధి' ప్రభంజనం

ఉపముఖ్యమంత్రులు తమ స్థానాల్లో తిరుగులేని విజయం సాధించారు.
సామ్రాట్ చౌదరి (బీజేపీ, డిప్యూటీ సీఎం) తారాపూర్‌లో 45,843 ఓట్ల మెజారిటీతో గెలిచారు.
మరో డిప్యూటీ సీఎం విజరు కుమార్ సిన్హా లఖిసరారులో విజయ ఢంకా మోగించారు.రామ్ కృపాల్ యాదవ్ దానాపూర్‌లో 29,133 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.సామాజిక మాధ్యమాల్లో భారీ ఫాలోయింగ్ ఉన్న జానపద గాయని, బీజేపీ అభ్యర్థి మైథిలీ ఠాకూర్ అలీనగర్ నుంచి విజయం సాధించారు. ఎన్నికల సమయంలో హత్య కేసులో అరెస్ట్ అయ్యి జైల్లో ఉన్న జేడీయూ అభ్యర్థి అనంత్ కుమార్ సింగ్ మొకామా నియోజకవర్గంలో 28వేల ఓట్ల మెజారిటీతో గెలిచి సంచలనం సృష్టించారు.

**మహాగఠ్‌బంధన్‌కు భారీ ఎదురుదెబ్బ: 34 స్థానాలకే పరిమితం**
ఆర్‌జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ ఈ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. కేవలం 34 స్థానాల్లో మాత్రమే ఆ కూటమి ప్రభావం చూపగలిగింది.
మహాగఠ్‌బంధన్ మొత్తం 34, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) 24 ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) 6 సీపీఐ-ఎంఎల్ 2,,సీపీఐ (ఎం)1 ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ (ఐఐపీ) 1, సీపీఐ/వికాసీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) 0

**తేజస్వీ యాదవ్ హ్యాట్రిక్ విజయం:**
మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ రాఘోపూర్‌లో 14వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆ నియోజకవర్గంలో ఆయనకు ఇది వరుసగా మూడో విజయం కావడం గమనార్హం. అయితే, ఆయన సోదరుడు, జేజేడీ అభ్యర్థి తేజ్ ప్రతాప్ యాదవ్ మాత్రం మహువాలో ఘోరంగా ఓడిపోయారు.

**కాంగ్రెస్, వీఐపీలకు తీవ్ర పరాభవం**
కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేయగా, కేవలం 6 సీట్లు మాత్రమే పొంది ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వికాసీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అయితే కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది.

**ఏఐఎంఐఎం అదరగొట్టింది: ఇతరుల పరిస్థితి**
ముస్లిం మెజారిటీ స్థానాల్లో ఏఐఎంఐఎం పార్టీ తనదైన ముద్ర వేసి, ఐదు స్థానాల్లో గెలిచింది. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఒక స్థానంలో గెలుపొందగా, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నెలకొల్పిన జనసూరజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది.
ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) 5 బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) 1 జన్ సురాజ్ 0

# 'జంగిల్‌రాజ్'ను తిరస్కరించిన యువత

**(న్యూఢిల్లీ, నవంబర్ 14, 2025):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి సాధించిన ప్రచండ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సంబరాల్లో నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని, ఈ విజయం భారత ప్రజాస్వామ్యానికే నిదర్శనమని కొనియాడారు.

**ఎన్‌డీఏకు ప్రచండ విజయం: "ప్రజల హృదయాలను గెలుచుకున్నాం"**
"బిహార్ ప్రజలు ఎన్‌డీఏకు అఖండ విజయం అందించారు," అని ప్రధాని మోదీ అన్నారు. ఎన్‌డీఏ కార్యకర్తలు బిహార్ ప్రజల సేవకులుగా నిరంతరం శ్రమించి, వారి హృదయాలను గెలుచుకున్నారని ఆయన ప్రశంసించారు. బిహార్ ప్రజలు రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు చేసి, మరోసారి ఎన్‌డీఏ సర్కారు రావాలని కోరుకున్నారని ప్రధాని అభిప్రాయపడ్డారు.

**"మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయం!"**
మోదీ తన ప్రసంగంలో "జంగిల్‌రాజ్" అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. "మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు," అని ఆయన స్పష్టం చేశారు. బిహార్‌లో గత అస్తవ్యస్త పాలనను ప్రజలు, ముఖ్యంగా యువత, తిరస్కరించారని ఆయన సూచించారు. "బిహార్‌లో కట్టా సర్కారు తిరిగి రాదు," అంటూ తనదైన శైలిలో ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

**బిహార్ విజయం - భారత ప్రజాస్వామ్య విజయం**
"బిహార్ ఘన విజయం అన్ని రికార్డులను తుడిచిపెట్టింది," అని మోదీ అన్నారు. భారీ విజయం కట్టబెట్టిన బిహార్ యువత, మహిళలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రక విజయాన్ని భారత ప్రజాస్వామ్య విజయంగా ప్రధాని అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళి**
తమ ప్రసంగం ప్రారంభంలో, బిహార్ చరిత్రలో గొప్ప నాయకులుగా నిలిచిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ మరియు కర్పూరి ఠాకూర్‌కు ప్రధాని మోదీ నివాళులర్పించారు. వారి ఆశయాలకు అనుగుణంగానే బిహార్‌లో సుపరిపాలన కొనసాగుతుందని పరోక్షంగా సూచించారు. దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం కార్యకర్తలు, నేతల సంబరాలతో హోరెత్తింది. ప్రధాని మోదీ ప్రసంగం వారిలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

# సస్పెన్స్ కింగ్ నితీశే !

తావిచ్చింది. సీఎం పదవిపై భాగస్వామ్య పక్షాల మధ్య లోపలి చర్చలు జరుగుతున్నాయనే దానికి ఇది సంకేతంగా భావిస్తున్నారు.

**ఢిల్లీ, పాట్నా లెక్కలు: నితీశ్‌కు ఉన్న అత్యంత బలమైన బేరమాడే శక్తి**
సీఎం పదవి కోసం బీజేపీ పట్టుబట్టాలంటే, అది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే ఇబ్బంది తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

**నితీశ్‌కు ఉన్న బలం :** 12 మంది ఎంపీలతో కేంద్ర ఎన్‌డీఏ ప్రభుత్వంలో కింగ్ మేకర్‌గా ఉన్నారు. జేడీయూ మద్దతు ఉపసంహరించుకుంటే కేంద్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో పడుతుంది. రాష్ట్రపతి ఎన్నికలు 2027లో రాష్ట్రపతి ఎన్నికలను ప్రభావితం చేయగల ఎంపీల సంఖ్య జేడీయూకు ఉంది. నితీశ్‌ను డిస్టర్బ్ చేయడం, భవిష్యత్తులో జరగబోయే కీలక ఎన్నికలకు నష్టం కలిగించవచ్చు. గతంలో సీఎం పదవి కోసం లాలూ (ఆర్‌జేడీ)తో చేతులు కలిపిన చరిత్ర ఉంది. నితీశ్ మళ్లీ మహాకూటమిలో చేరితే, మ్యాజిక్ ఫిగర్ (122) అందుకోలేకపోయినా, రాజకీయ అస్థిరత పెరిగి బీజేపీకి నష్టం. "సీఎం పదవి కంటే కేంద్రంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వమే బీజేపీకి అతి ముఖ్యమైనది. అందుకే నితీశ్‌ను డిస్టర్బ్ చేసి, ఇక్కట్లను కొని తెచ్చుకునే రిస్క్‌ను బీజేపీ తీసుకోదని రాజకీయ పరిశీలకుల

విశ్లేషణ

**విపక్ష కూటమిలోకి నితీశ్ ప్రవేశం: లెక్కలు ఎంతవరకు సరిపోతాయి?**
నితీశ్ (జేడీయూ) మహాకూటమిలో చేరితే మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోవడం కష్టతరమైనప్పటికీ, ఇది బీజేపీకి పెద్ద తలనొప్పిగా మారుతుంది.
జేడీయూ (85) ఆర్‌జేడీ (25) కాంగ్రెస్ (5) వామపక్షాలు (2) = 117 స్థానాలు (మెజారిటీకి 5 సీట్లు తక్కువ)

**ఉప ముఖ్యమంత్రి పదవి: చిరాగ్ పాశ్వాన్ డిమాండ్!**
నితీశ్ మరోసారి సీఎం అవుతారని ప్రధానమంత్రి మోదీ మరియు కేంద్ర మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. ఈ హామీని బీజేపీ జవదాటే సాహసం చేయకపోవచ్చు. అయితే, మంత్రి పదవులపై నితీశ్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఎక్కువ స్థానాలు గెలిచినందున, రాబోయే ప్రభుత్వంలో తమ పార్టీకి ఒక ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఎల్‌జేపీ (రామ్ విలాస్ - 19 స్థానాలు) అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేసే అవకాశాలు బలంగా ఉన్నాయి.ప్రస్తుతం బీజేపీ నుంచి సామ్రాట్ చౌదరి, విజరు కుమార్ సిన్హా ఇద్దరు డిప్యూటీ సీఎంలుగా ఉన్నారు. కొత్త సమీకరణాల్లో ఈ పదవుల సంఖ్య, భాగస్వామ్యంపై స్పష్టత రావాల్సి ఉంది.మొత్తం మీద, బిహార్ సీఎం పీఠం ఇప్పుడు నితీశ్ కుమార్ చేతిలో ఉన్న ఒక రాజకీయ బ్రహ్మాస్త్రం లాంటిదని, దానిని ఆయన ఎలా ఉపయోగిస్తారనేది రాష్ట్ర, కేంద్ర రాజకీయాల భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది.

# జూబ్లీహిల్స్ తీర్పు 'భూకంపానికి ముందు ప్రకంపన'

**హైదరాబాద్ నవంబర్ 14,** : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరుగుతోందని, ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పును బీజేపీకి గట్టి హెచ్చరికగా అభివర్ణించారు.ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎన్నికల ఫలితాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఓట్ల శాతం క్రమంగా పెరుగుతోందని వివరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39% ఓట్లు రాగా, ఆరు నెలల తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అది 42%కి పెరిగింది. జూబ్లీహిల్స్‌లో ఏకంగా 51% ఓట్లను ప్రజలు కాంగ్రెస్‌కు ఇచ్చారని, ఇది సంక్షేమ పథకాలను ప్రజలు ఆశీర్వదించారనేందుకు నిదర్శనమని తెలిపారు."గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం," అని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీకి ఒక గట్టి హెచ్చరికగా అభివర్ణించారు.కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే బీజేపీ ఓట్లు 65 వేల నుంచి 17 వేలకు తగ్గాయని, దీనిపై కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలన్నారు. "జూబ్లీహిల్స్ ఫలితాన్ని భూకంపానికి ముందు వచ్చే ప్రకంపనగా చూడాలి. తీరు మారకుంటే భూకంపం లాంటి ఫలితాలు బీజేపీకి వస్తాయి," అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేంద్ర మంత్రులు రాజకీయాలు మాని, రాష్ట్రాభివృద్ధికి కలిసి రావాలని, ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత బీజేపీ ఎంపీలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

కేటీఆర్‌కు సూచన: అహంకారాన్ని తగ్గించుకోవాలి
ప్రతిపక్ష నేత కేటీఆర్‌లో అధికారం పోయినప్పటికీ అహంకారం, అసూయ పోలేదని విమర్శించిన సీఎం, ఆయన తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. "పదవులు ఎవరికీ శాశ్వతం కావు. ఫేక్ న్యూస్, ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దు," అని హితవు పలికారు.జూబ్లీహిల్స్‌లో మద్దతు ఇచ్చినందుకు ఎంఐఎంకు, అసదుద్దీన్ ఒవైసీకి కాంగ్రెస్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరని, ఆయన ఆరోగ్యం సహకరించడం లేదని, అందుకే ఆయన గురించి స్పందించాల్సిన అవసరం లేదని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రిగ్గింగ్‌తో గెలిచారు!"

**జూబ్లీహిల్స్, హైదరాబాద్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎదురైన పరాజయం కంటే, ఎన్నికల ప్రక్రియ జరిగిన తీరుపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక పద్ధతుల్లో విజయం సాధించిందని ఆమె ఘాటైన ఆరోపణలు చేశారు.

**ప్రధానంగా ఆమె చేసిన ఆరోపణలు ఇవి:**

**పోలింగ్ రోజు అరాచకం:** "ఒక మహిళపై అంతమంది రౌడీయిజం చేశారు," అని ఆమె ఆవేదన చెందారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవని అన్నారు.

**రిగ్గింగ్‌తో గెలుపు:** కాంగ్రెస్ పార్టీ ప్రతిచోటా రిగ్గింగ్ చేయడం వల్లనే గెలిచిందని సునీత స్పష్టం చేశారు.

కౌంటింగ్ రోజు వేధింపులు: కౌంటింగ్ హాల్‌లో కూడా ఉదయం నుంచే కాంగ్రెస్ కార్యకర్తలు ఆడవాళ్లపై ర్యాగింగ్ మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**భయభ్రాంతులు:** కాంగ్రెస్ నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, రౌడీ రాజకీయం చేశారని విమర్శించారు.సునీత మాట్లాడుతూ, గత ఎన్నికలకు, ప్రస్తుత ఎన్నికలకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

అమీన్పూర్ నవంబర్ 14 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి ఫలితాలు వెలువడిన వెంటనే పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి, పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షోద్వేగాల్లో మునిగిపోయి నేతలను అభినందించారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలిచి, సమిష్టిగా ప్రచారం జరపడం పార్టీ విజయానికి దోహదపడిందని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఅవకాశం వచ్చిన ప్రతి చోట ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వేల్యుయేషన్‌లో నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని వెల్లడించారు. నవీన్ యాదవ్ విజయం కూడా ఆ విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఈ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంచాయని, అదే ఈ ఎన్నికల్లో స్పష్టమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్, రాజేష్ చారి, లక్ష్మణ్,గోపాల్ రెడ్, మల్లేష్ యాదవ్, బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, రాంచేదర్ రెడ్డి, లక్ష్మణ, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ పెద్ద లక్ష్మణ అమీడ్ చుక్క రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ , వెంకట్,తో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వడియారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు

చేగుంట నవంబర్ 14 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల వడియారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకన్న గారి వెంకట గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 24,729 మెజారిటీ తో గెలుపొందడం పట్ల వడియారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ. ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని అన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీఇన్చార్జి కాంగ్రెస్ పార్టీచెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, అంకన్న గారి సాయికుమార్ గౌడ్,సంద్రు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ వెళ్లి అక్కడ ప్రచారం చేసినారు వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు ఈ కార్యక్రమంలో అంకన్న గారి వెంకట గౌడ్, బిస్కీ రామచంద్ర రెడ్డి, బండారి పోచయ్య, చిప్ప నారాయణ, మామిళ్ల బాలయ్య, మామిండ్ల ఆంజనేయులు, తీగల సిద్ధిరాములు, పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### డయాబెటిస్ డే సందర్భంగా 36 మంది యోగ అభ్యసకులకు డయాబెటిక్ పరీక్షలు

చేగుంట నవంబర్ 14 మెదక్ టుడే న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలోఇంటర్నేషనల్ డయాబెటిస్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు,పరీక్షలు డయాబెటిక్ వాక్ నిర్వహించడం జరిగింది. చేగుంట పట్టణంలోని శ్రీ కారిత్యా వీర యోగాఆశ్రమం నందు యోగా గురువు కర్ణం గణేష్ సూచన మేరకు ఉదయం ఏడు గంటలకు 36 మంది యోగ అభ్యాసకులకు డయాబెటిక్ పరీక్షలు నిర్వహించి లైన్స్ క్లబ్ డిసి (డయాబెటిక్) సి హెచ్ నర్సింలు సార్ డయాబెటిక్ పై అవగాహన సదస్సు నిర్వహించి ఎలా తగ్గించుకోవాలో కొన్ని చిట్కాలు చెప్పడం జరిగింది .అలాగే యోగ ఆశ్రమంలో యోగా గురువులైన అల్లి నరేష్,గార్దాస్ మనోహర్ రావు,పెంట గౌడ్, ఈ రోజుల్లో 50 శాతం మంది డయాబెటిస్ వల్ల బాధపడుతున్నారు. కావున ఇది రాకుండా ముందు జాగ్రత్తగా రోజు యోగ అభ్యాసం చేయడం వల్ల మన శరీర ఆరోగ్యంతో పాటు డయాబెటిస్ని సంపూర్ణంగా నిర్మూలించవచ్చని తెలిపారు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ పులబోయిన నాగరాజు ,జోన్ చైర్పర్సన్ ఆకుల సుఖేందర్ డిఎస్ ద్యావ లింగమూర్తి ,డిసి సిహెచ్ నర్సింలు, పాస్ట్ ప్రెసిడెంట్లు దాసోజు వీరబ్రహ్మం, గార్దాస్ మనోహర్రావు రజనకు రామచంద్రం లైన్స్ క్లబ్ సభ్యులు యోగ గురువు అలీ నరేష్, పెంటగౌడ్, యోగాభ్యాసకులు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ సంతోష్ ప్రశాంత్, శేఖర్, వారాల నర్సింలు శ్రీ కార్తివీర యోగ ఆశ్రమం అభ్యాసకులు పాల్గొన్నారు



# వేగంగా ధాన్యం కొనుగోలు

### ఇప్పటివరకు జిల్లాలో 01 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది

### 70శాతం మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ

### కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్, నవంబర్, 14, మెదక్ టుడే న్యూస్: ప్రతినిధి శుక్రవారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా లో దాదాపు 500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సన్న రకం దొడ్డు రకం ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నామన్నారు. కొనుగోలు సెంటర్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడం జరిగిందనీ వివరించారు. తేమ శాతం వచ్చిన వెంటనే కాంటబెట్టి వెంటనే మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. రవాణాకు సంబంధించిన వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందనీ, ధాన్యం తరలింపు కోసం 67 రైస్ మిల్లులు ట్యాగింగ్ చేయడం జరిగిందనీ,ఇంకా 20 మిల్లులను ట్యాగింగ్ కొరకు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈరోజు వరకు లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందనీ ,గత సంవత్సరం ఇదే నెలలో 9060 మంది రైతుల నుంచి 44,718.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 24,700 మంది రైతుల నుండి 1,03,411.240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 84.19 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. ఈసారి అంచనాలకు మించి సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు. రైతులందరూ ఈ అవకాశ సద్వినియోగం చేసుకుని తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లతే మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. డిసెంబర్ కల్లా కొనుగోలు పూర్తిచేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఈ కొనుగోలు కేంద్రం లో 80 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా 70 మందికి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందనీ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. జిల్లావ్యాప్తంగా 70% రైతులకు ధాన్యానికి సంబంధించి వారి ఖాతాలలో డబ్బులు జమ అయినట్లు వివరించారు. ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత పారదర్శకంగా గౌరవిస్తుందని సన్న వడ్లకు బోనస్ చెల్లించే విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్ కు సంబంధించిన డబ్బులు ఆకౌంట్లో జమవుతుంద ని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

### విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు

### అందజేసిన ఎంఈఓ నీరజ



చేగుంట నవంబర్ 14 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,సాంస్కృతిక, డ్రాయింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ నవంబర్ 14, 1889 జవలాల్ నెహ్రూ జన్మించారని, వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు భారతదేశంలో అందరూ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని వారు అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రఘుపతి,చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్,సురేందర్,శారదా,రాధ,రమాదేవి,రమా,సరస్వతి,భవాని,శ్రీవాణి, ఉమా మహేశ్వరి, ఉమా దేవి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు సీఎం రేవంత్ రెడ్డిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు..



చేగుంట నవంబర్ 14 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 24,729 మెజారిటీ తో గెలుపొందడం పట్ల చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ గారి ఆధ్వర్యంలో చేగుంట గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు..ఇది రేవంతన్న పాలనకు జూబ్లీ హిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీర్పు అని అన్నారు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వడియారం జిల్లా పరిషత్ హై స్కూల్లో జవహర్లాల్ నెహ్రూ జయంతి



చేగుంట నవంబర్ 14 మెదక్ టుడేన్యూస్చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ హై స్కూల్లో జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజువేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. వేడుకలను ఉద్దేశించి హెచ్ఎం లీలావతి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ 1889, నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించారు. ఆయన భారతదేశపు తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రాజకీయాలలో కీలక నాయకుడు. నెహ్రూ విద్యనంతా ఇంగ్లండ్‌లో అభ్యసించారు, ఆ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి న్యాయవాదిగా పనిచేసిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన 1947 నుండి 1964 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారు,అని అన్నారు.నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది



## వడియారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

### పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేసిన రామాయంపేట శంకర్



**చేగుంట నవంబర్ 14 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో జవాహర్ లాల్ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటలు, పాటలు, చిత్రలేఖనము వంటి అంశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు మాట్లాడుతూ నెహ్రూ గారికి బాలబాలికలు అంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజుని ప్రతి ఏటా బాలల దినోత్సవముగా అన్ని పాఠశాలల్లో జరుపుకుంటారని పేర్కొన్నారు. స్థానిక గ్రామస్తుడైన చాకలి రామయంపేట శంకర్ పాఠశాలలోని బాలబాలికలకు అరటి పండ్లను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు వసంత, అమరేశ్వరి మరియు విద్యార్థులు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్,నవంబర్,14,మెదక్ టుడే న్యూస్: ప్రతినిధి** శుక్రవారం మెదక్ గ్రంథాలయంలో 58 వ గ్రంథాలయాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునాథరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తను 5 లక్షల విలువగల పుస్తకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, దీనికి ప్రణాళిక చేయాలని గ్రంథాలయ కార్యదర్శికి సూచించారు. మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ గ్రంథాలయంలో చాలామంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలుపుతున్న అన్నారు. విద్యార్థులు తమ చదువుల్లో, పోటీ పరీక్షల్లో మాత్రమేకాదు, వ్యక్తిత్వ వికాసంలో కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ,పుస్తకాలు, నూతన విషయాలు,వివిధ సమాచార వనరులు, ప్రయోగనలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తాయనీ,అన్ని వయస్సుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు, ఉపయోగపడుతాయన్నారు. పరిశోధనలకు, ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు అవసరమైన వనరులను స్థానికంగా అందిస్తున్నాయన్నారు. డిజిటల్ లైబ్రరీల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ సమాచారాన్ని సురక్షితంగా పొందగలుగుతారనీ,చదవడం, అభ్యాసం, సమాచారాన్ని పొందడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధి సుసాధ్యం అవుతుందనీ పాఠకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కిక్ ఇస్తున్న బెల్ట్ షాపులు

**పుట్టగొడుగుల వెలుస్తున్న బెల్ట్ షాపులు**

**ముడుపుల మత్తులో కన్నెత్తి చూడని ఆబ్కారి అధికారులు**

**గ్రామాలు పట్టణాల్లో మద్యం ఏరులై పారుతున్న చోద్యం చూస్తున్న అధికారులు**

**మత్తుకు బానిస అవుతున్న నేటి తరం యువత**

**జోరుగా పట్టణాల్లో పల్లెల్లో బెల్ట్ షాపుల దందా**


**ప్రతి కిరాణా కొట్టు ప్రత్యామ్నాయ బెల్టు షాపే**

**ఎనీ టైం కిక్ ఇస్తున్న బెల్ట్ షాపులు**

**బెల్ట్ షాపులపై జిల్లా కలెక్టర్ అబ్కారి అధికారులు ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు**

**వైన్ షాపులను తలదన్నేలా బెల్ట్ షాప్‌ల దందాలు**

**ఎమ్మార్పీకి మించిన ధరలు**




**మెదక్ నవంబర్ 14మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
పల్లెలో పట్టణాల్లో రాత్రింబవళ్లు కిక్కు ఎక్కిస్తున్న బెల్ట్ షాప్ లు పల్లెల్లో బెల్ట్ షాప్ ల దందా జోరుగా సాగుతుంది తాగేందుకు గుక్కెడు నీరు లేని మారుమూరు ప్రాంతాల్లో మందు ఏరులై పారుతుంది లిముడుపుల మత్తులో కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులులి నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా గ్రామాల్లో పట్టణాల్లో పుట్టగొడుగుల పెరుగుతున్న బెల్టు షాపులు పల్లెలు పట్టణాలు గల్లిగల్లి లో మత్తులో జరుగుతున్నాయి నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు అనేకమంది బెల్ట్ షాపులు మద్యం కొనుగోలు చేసి జేబులో చేసుకుంటున్నారు అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధుల పాలవుతున్నాయి

**మద్యం ఏరులై పారుతున్న గ్రామాలు పట్టణాలు**

గ్రామాలు పట్టణాలు మన తేడా లేకుండా పుట్టగొడుగుల బెల్ట్ షాపులు పెరగడంతో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల నిర్లక్ష్య వైఖరికి ఇది కూడా కారణమే వైన్ షాపులో సమయ వేళలు పాటించడం వల్ల కొంత కట్టడికి దారి ఉంటుంది కానీ బెల్ట్ షాపులు 24 గంటలు ప్రజాసేవలో ఉండటం వలన మందుబాబులకు కిక్కు కరువు లేకపోలేదు పల్లె ప్రాంతాల్లో బెల్ట్ షాపుల పోటీ తత్వం రోజురోజుకి తీవ్రంగా పెరిగిపోతుంది

**బెల్ట్ షాపులపై నాజర్ వెయ్యని అధికారులు రాజకీయ నేతలు**

గ్రామాల్లో పట్టణాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుక రావడంతో యువత మత్తుకు బానిసవుతున్నారు వైన్ షాపుల యాజమాన్యం కూడా బెల్టు షాపులకు జోరుగా నడిపించేందుకు అండదండగా ఉంటున్నారు మండలానికి రెండు వైన్ షాపులు ఉన్నట్టయితే మండలం మొత్తం మీద గ్రామాల్లో కలిపి 200కు పైగా బెల్ట్ షాపులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్ అధికారులు కొరడా జులిపించాల్సిన అవసరం ఉంది సుమారుగా ఒక్కొక్క గ్రామానికి మూడో నుంచి 4 బెల్ట్ షాపులు దర్జాగా దందాలు చేసుకుంటున్నారు స్థానిక నాయకులు కూడా చర్యలు తీసుకోకుండా అధికార దాహంతో యువత భవిష్యత్తు గురించి ఆలోచించకుండా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న మరికొందరు నాయకులు మద్యపానం నిషేధం అని చెప్పాల్సిన నాయకులే మద్యానికి యువతను బానిసను చేస్తున్నారు లిప్రతి కిరాణా దుకాణం ప్రత్యామ్నాయ బెల్ట్ షాపేలి పల్లెల్లో సుమారుగా అన్ని కిరణం దుకాణాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువయ్యాయి మరికొన్ని కిరాణా దుకాణాల్లో నామమాత్రంగా కిరాణా వ్యాపారం చేస్తూనే అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతాయి లాభాల గాడిలో ఉండాలన్న లక్ష్యంతో ముందుకు దూసుకెళ్తున్న బెల్ట్ షాపులు మందుబాబులు కూడా నియంత్రణ నివారణ మార్గమని ఆత్మ విమర్శ చేసుకున్నప్పుడే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోగలుగుతారు

**ఎనీ టైం కిక్ ఇస్తున్న బెల్ట్ షాపులు**

రాత్రింబవళ్లు తేడా లేకుండా కిక్కు ఇస్తున్న బెల్ట్ షాపులు వైన్ షాపులను తలదన్నేలా బెల్ట్ షాపులు అడ్డగోలుగా అక్రమంగా మాద్యం విక్రయిస్తూ మందు బాబుల నుండి నిలువు దోపిడి నిర్భయంగా జరుగుతుంది ఆంక్షలు విధించేవారు అడ్డు చెప్పేవారు కరువు వైన్ షాపుల విక్రయాల కంటే బెల్ట్ జోరు గా పరుగులు పెడుతుంది పల్లెల్లో బెల్ట్ షాపుల పై సూక్ష్మంగా నిఘా లేదంటున్న ప్రజలు

**బెల్ట్ షాపులది అదనపు భారం**

బెల్ట్ షాపుల్లో మందుబాబులపై అదన భారం మోపుతుంది వైన్ షాపులో ఎమ్మార్పీ ధరల కంటే ఒక క్వార్టర్ పైన 30 నుండి 40% వరకు సొమ్ము చేసుకుంటున్నా వైనం దండుకోవడం ఒకవైపు అయితే గల్లీలో బెల్టుల క్రేజ్ రోజు రోజుకు విపరీతంగా పెరుగుతుంది బెల్ట్ షాప్ ల వారు అదనంగా 20 రూపాయలు పెంచి కస్టమర్లకు విక్రయిస్తున్నారు విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు ఎవరికి నచ్చిన విధంగా వారు ధర నిర్ణయించుకొని క్వార్టర్ పైన 30 రూపాయలు ఫుల్ కనీసం 120 రూపాయలు బీరు పైన 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు వైన్ షాప్ లో ఉండే ప్రతి బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం ప్రతి ఒక్క గ్రామంలో గల్లి గల్లి కి బెల్ట్ షాపులు వెలగటంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసిన అధిక ధరలకు విక్రయిస్తున్నారు అధిక ధరలే కాకుండా ఖాతా బుక్కు పెట్టి వడ్డీ వసూలు కూడా చేస్తున్నారు అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు దీనివలన అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జోబులు గుల్ల చేసుకుంటున్నారు అప్పులు చేసి తాగటం వల్ల కుటుంబాలు రోడ్డున పాలవుతున్నాయి ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేత దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో పూర్తిగా మద్యం విక్రయించకుండా ఆంక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్..

**మెదక్,నవంబర్,14,మెదక్ టుడే న్యూస్: ప్రతినిధి** శంకరంపేట ఆర్ మండలంలోని మిర్జాపల్లి గ్రామ చెరువులో మరియు గజ గట్లపల్లి లో శుక్రవారం ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ చేస్తుందన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభపరిణామంపేర్కొన్నారు. చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు.

### లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే, డాక్టర్ మైనాంపల్లి రోహిత్..

**మెదక్,నవంబర్,14,మెదక్ టుడే న్యూస్: ప్రతినిధి**
శంకరంపేట ( ఆర్ )మండలం మిర్జాపల్లి తాండ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, శుక్రవారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృత్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ దామోదర్,డి ఈ యాదగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com, Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..